క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పెబ్బేరు రూరల్: సీఎం సహాయనిధి నుంచి మంజూరయిన చెక్కులను రాష్ట్ర ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమవారం జిల్లాకేంద్రంలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మికి రూ.40 వేలు, బోయ మణెమ్మకు రూ.10 వేలు చెక్కులను అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కురుమూర్తి, మాజీ సర్పంచ్ జానకీ, కొండన్న, గొల్ల రాములు, సీనియర్ నాయకులు గోకం వెంకటయ్య, ఇసాకి, పుట్ట బాలరాజు, కావలి బాలకృష్ణ, గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉద్యోగం



కొత్తకోట రూరల్: మండలంలోని రామనంతాపురం గ్రామానికి చెందిన జి.ప్రవళిక రెడ్డి మొదటి ప్రయత్నంలోనే నీటి పారుదల శాఖ (ఇరిగేషన్) విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఉద్యోగం సాధించారు. ఇటీవల వెల్లడించిన ఫలితాల్లో మెరుగైన మార్కులతో ఉద్యోగం పొందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జి.ప్రవళికరెడ్డి తల్లిదండ్రులు సువర్ణ, గోవర్ధన్‌రెడ్డి వ్యవసాయం చేస్తూ కుమార్తెను ఉన్నత చదువులు చదివించారని, వారి కష్టానికి ప్రతిఫలం లభించిందని గ్రామస్తులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్నేహ ఫౌండేషన్ వారు పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. అదే విధంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థుల అకాడమిక్ పురోభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు, స్నేహ ఫౌండేషన్ వారికి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాణం విష్ణు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ పరిసరాల్లో అపరిశుభ్రత



ఆత్మకూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ అపరిశుభ్రతకు నిలయంగా మారి దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్, మండల అధ్యక్షుడు రవికుమార్, ప్రధానకార్యదర్శి యూసూఫ్ అన్నారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించి సమస్యల గురించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సమీర్, జిలాని, చరణ్, పాష, వసీం, విద్యార్థులు ఉన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం



వీపనగండ్ల: గర్భిణులు పోషకాహారం తీసుకోవడం ద్వారా వారు ఆరోగ్యంగా ఉండడంతో పాటు పిల్లలు బలిష్టంగా పుడతారని, బాలింతలు చంటిపిల్లలు పుట్టిన గంట నుంచే పాలు ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్లు సూచించారు. తల్లి ముర్రు పాలు పట్టించడం ద్వారా చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అంగన్‌వాడీలు ఇంటింటికీ తిరుగుతూ తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుగుణాబాయి, ఎల్లమ్మ, మహేశ్వరి, సువర్ణ, కమల, పారిజాత, కృష్ణమ్మ, చంద్రకళ, భారతి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: అప్పుడే పుట్టిన చిన్నారులకు తల్లి పాలు పట్టించడం ద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నర్మద అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పాంరెడ్డిపల్లిలో ప్రసూతి మహిళల ఇళ్లకు వెళ్లి తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం శారద, అంగన్‌వాడీ టీచర్లు నాగేంద్రమ్మ, రాధిక, బాలీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మస్తీపురం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న డీపీఓ రమణమూర్తి



శ్రీరంగాపురంలో..

మొక్కలను సంరక్షించాలి

కొత్తకోట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేడుతున్న స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కొత్తకోట మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుఖేశిని అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో కమిషనర్ ఎస్ఎన్ సూర్యకుమార్‌తో కలిసి మున్సిపల్ సిబ్బందితో తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయించడంతో పాటు ఆయా కాలనీలో పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాజా, మున్సిపాల్ సిబ్బంది వెంకటయ్య, ఇంజినీర్ శ్రీధర్, అధికారులు తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, స్వచ్ఛమైన నీటినే తాగాలని, మొక్కలను నాటాలని జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి, మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ సుజాత, చైర్‌పర్సన్ గాయత్రి, కమిషనర్ నాగరాజు అన్నారు. మంగళవారం ఆత్మకూర్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాటర్ ట్యాంకుల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీఓ శ్రీరాంరెడ్డి, ఏపీఓ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అమరచింత: స్వచ్ఛతతోనే మనిషి ఆరోగ్యకర జీవితం పొందుతాడని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, ప్రత్యేకాధికారి, మత్స్యశాఖ ఏడీ లక్ష్మప్ప, డీపీఓ రమణ అన్నారు. పట్టణంలోని ఆయా వార్డుల్లోని ఓవర్‌హెడ్ ట్యాంకుల వద్ద పరిసరాలను శుభ్రపరిచారు. ప్రార్థన మందిరాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలతో పాటు చెత్తచెదారం తొలగించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జీఎస్ గోపి, తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, కమిషనర్ నురుల్‌నదీం, ఎంపీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



సోళీపురంలో మొక్కలు నాటుతున్న అధికారులు

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు జమ్మాపూర్, కేతేపల్లి, వెంగళాయిపల్లి, బండపల్లి గ్రామాల్లో డీఆర్‌డీఓ, మండల ప్రత్యేకాధికారి ఉమాదేవి సిబ్బందితో రోడ్లను, తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేశారు. పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం వంటి వాటిపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. వెంగళాయిపల్లిలో జీపీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోవింద్‌రావు, ఎంపీఓ రఘురాములు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: రంగవరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, అధికారులు మొక్కలు నాటారు.

ఖిల్లాఘనపురం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెద్దగా పెంచే బాధ్యత తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి మల్లయ్య అన్నారు. మండలంలోని సోళీపురం ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపీడీఓ వెంకటాచారి, తహసీల్దార్ పాండునాయక్, ఎంఈఓ ఉషారాణి, ఎస్ఐ శ్రీహరి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఓ మల్లయ్య, ఎంపీఓ రాజు, ఏఈ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్ సూచించారు. శ్రీరంగాపురంలోని ఎస్సీ వాడ ప్రాథమిక పాఠశాలలో అధికారులతో కలసి ఆయన మొక్కలు నాటారు.



బండపల్లిలో డీఆర్‌డీఓ ఉమాదేవి



రంగవరంలో..



కొత్తకోటలో..

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె



పట్టణంలోని ఐదో వార్డు ఎస్సీకాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె ప్రమాదభరితంగా కూలేందుకు సిద్ధంగా ఉంది. దిమ్మె పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పాటు తీగ మొక్కలు అల్లుకోవడంతో ఆ ప్రాంతంలో ఎర్తింగ్ షాక్ వస్తుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి విద్యుత్ ప్రమాదాలు జరుగకముందే మరమ్మతు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– ఆత్మకూర్

కబ్జాకు గురైన భూమిని కాపాడుకుంటాం

అమరచింత: పట్టణంలోని 5 వ వార్డులో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడుకుంటామని కాలనీకి చెందిన యువకులు అరుణ్‌కుమార్, ఫిరోజ్, ప్రకాశం అన్నారు. వార్డులో పేదల ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తుల నుంచి స్థలం కొని ఇచ్చిందని, ఆ భూమిని కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారి నుంచి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఐదో వార్డుకు చెందిన యువకులు మంగళవారం కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించారు. ఈమేరకు మాట్లాడుతూ 1977లో సర్వేనంబర్ 506 లోని 8 ఎకరాల 38 గుంటల భూమిని ఆత్మకూర్‌కు చెందిన మొఠం బాయిసేట్ల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇల్లు, రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాల తర్వాత బావితో పాటు 27 గుంటల స్థలం మిగిలింది. ఇదే స్థలంలోని బావిని మణికుమార్ అనే వ్యక్తి 2008లో అదే సేట్ వద్ద తాను కొనుగోలు చేసినట్లు డాక్యుమెంట్లు సృష్టించి అక్కడ హద్దులు పాతుకొని ఇల్లు కట్టుకున్నాడని ఆరోపించారు. మణికుమార్ అక్రమించుకున్న భూమి అప్పట్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన 8 ఎకరాల 38 గుంటల్లోనే ఉందన్నారు. ఇదే వ్యవహారంపై అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌తో పాటు తహసీల్దార్‌కు విషయం తెలిసినా స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేశారు.



కబ్జాకు గురైన స్థలాన్ని చూపిస్తున్న యువకులు

జములమ్మ గుడికి దారి ఏర్పాటు చేయాలి

పెబ్బేరు రూరల్: వనపర్తి పట్టణంలోని గ్రామ దేవత జములమ్మ గుడికి దారి ఏర్పాటు చేయాలని మంగళవారం మెకానిక్ శ్రీను సమక్షంలో భక్తులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో రాజారామేశ్వరావు ప్రతిష్ఠించిన జమ్ములమ్మ గుడికి సంత స్థలం కేటాయించాలని రాజావారిని కోరామన్నారు. ప్రతి మృగశిర కార్తికి జమ్ములమ్మను భక్తులు దర్శించుకుంటారు. గుడికి 20 ఫీట్ల వెడల్పు బాటను వదుతుతూ ఆ స్థలంలో మున్సిపాలిటీ కార్యాలయం నిర్మాణం చేపట్టారు. కానీ వనపర్తి జిల్లా ఏర్పాటు చేయడంతో మున్సిపల్ కార్యాలయంలో ఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేశారు. కార్యాలయం భద్రత కోసం గుడికి వెళ్లే దారిని మూసివేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయాన్ని అక్కడ నుంచి తరలించడంతో తిరిగి ఆలయానికి దారి వదలాలని భక్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఫోనులో నెల రోజుల్లో గుడికి రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ వారితో దీక్షను విరమింపచేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీను, సింగోటం, వెంకట్, శ్రీధర్‌గౌడ్, జానకీరాం, సూగూరు రాము తదితరులు పాల్గొన్నారు.



నిరాహార దీక్ష చేస్తున్న భక్తులు

సీజనల్ వ్యాధులతో అప్రమత్తం



వనపర్తి పట్టణంలో..



పాన్‌గల్‌లో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

పాన్‌గల్: వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధులతో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. గర్భిణుల నమోదు పక్కాగా చేయిస్తూ వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకునేలా చూడాలని, ప్రతి గర్భిణీ పీహెచ్‌సీలోనే కాన్పు చేయించుకునేలా కృషి చేయాలన్నారు. పీహెచ్‌సీ ద్వారా అందుతున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లు నాగరాజు, శ్రీకాంత్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: దోమకాటు వల్ల వచ్చే డెంగీ, మలేరియా వ్యాధులపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు మంగళవారం వనపర్తి పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ, మలేరియా వ్యాధుల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులు నినాదాలు చేశారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు, మస్కిటో కాయిల్స్ వాడాలని ఉపాధ్యాయ బృందం ప్రజలకు సూచించారు.

వర్షాకాలంలోనూ తాగునీటి ఎద్దడి

ఖిల్లాఘనపురం: మండలంలోని అప్పారెడ్డిపల్లిలో వర్షాకాలంలోనూ తాగునీటి సమస్య గ్రామ ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. గ్రామంలో తాగునీరు అందించే బోరుబావుల్లో భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా అందించే నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చేసేది లేక పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి పంచాయతీ ట్రాక్టర్ సహాయంతో వాటర్ ట్యాంకు ద్వారా నీటిని అందించేందుకు యత్నిస్తున్నారు. గ్రామంలో పెద్దగా వర్షాలు కురవకపోవడంతో చెరువులోకి పూర్తి స్థాయిలో నీళ్లు రాలేదు. ప్రస్తుతం కేఎల్ఐ సాగునీరు వస్తేనే చెరువు నిండుతుంది. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామానికి మిషన్ భగీరథ నీటిని ప్రతి రోజులు అందించాలని ప్రజలు కోరుతున్నారు.



15 రోజులుగా పీహెచ్‌సీకి నీటి సరఫరా బంద్

పాన్‌గల్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో 15 రోజులుగా నీటి సరఫరా లేక సిబ్బంది, రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. స్టార్టర్ మరమ్మతు పేరుతో బోరు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో మూత్రశాలలు, మరుగుదొడ్లు మూతపడ్డాయి. ఒక్కరోజులో మరమ్మతు అయ్యే స్టార్టర్‌ను 15 రోజుల నుంచి పట్టించుకోకపోవడం పీహెచ్‌సీ సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం. పీహెచ్‌సీకి మిషన్ భగీరథ నీటి కనెక్షన్ కూడా లేకపోవడంతో మరింత ఇబ్బందికి కారణమైంది. మండల కేంద్రంలోని పీహెచ్‌సీపై జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లా అధికారులు పర్యవేక్షణ పెంచి ఇబ్బందులు లేకుండా చూడాలని రోగులు కోరుతున్నారు. ఈ విషయంపై పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా స్టార్టర్ మరమ్మతుతో పీహెచ్‌సీకి బోరు నీటి సరఫరా నిలిచింది వాస్తవమేనని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.



తాగునీటి సరఫరా లేకపోవడంతో నిరుపయోగంగా మారిన కొళాయిలు

గద్దర్‌కు ఘన నివాళి

కొత్తకోట రూరల్: ప్రజా గాయకులు గద్దర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ గద్దర్ సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా పాటలను రాసి పాడి ప్రజలను చైతన్య పర్చారన్నారు. పాటనే తూటాగా మలిచి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన కృషి మరువలేదన్నారు. గద్దర్ లేని లోటు తెలంగాణ సమాజానికి తీరనిదన్నారు.



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

ఆత్మకూర్: మండలంలోని ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదేళ్లుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు భాస్కర్‌సింగ్, సంతోషి, శ్రీనివాసులు, రాఘవేందర్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, కోటేష్, నాగన్న, రాంచంద్రయ్య, గంగాధర్, సురేందర్, దేవేందర్, బాలయ్య, శ్రీనివాస్, గోవర్దన్, మహమ్మద్, లక్ష్మణ్ తదీతరులు ఉన్నారు.

గుంటిపల్లిలో ఈఎల్‌టీఏ ఆధ్వర్యంలో..

గుంటిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ అధ్యాపకులుగా పదోన్నతి పొందిన అమరచింత, ఆత్మకూర్, మదనాపురం మండలాల ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్‌సింగ్, జీహెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, సతీష్, రమేష్, సభాశబ్‌నమ్, పాజీయ, వగ్గు ఉమాశంకర్ తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన పాఠశాల ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం నారాయణ, లలితమ్మ, ఆశాజ్యోతి, పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు సుమతి, నర్సమ్మ, సుదర్శన్‌ను ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

చోరీ కేసులో నిందితులకు జైలుశిక్ష

పెబ్బేరు రూరల్: పెబ్బేరులోని పలు దుకాణాల్లో చోరీకి పాల్పడిన కేసులో నిందితులకు వనపర్తి జేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి జానకి మంగళవారం జైలుశిక్ష విధించినట్లు ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు.. పెబ్బేరులోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన పట్టుమీద శ్రీనివాసులు దుకాణంలో 10 సెప్టెంబర్ 2022న చోరీ జరిగింది. మరుసటి రోజు బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. అప్పటి ఎస్ఐ రామస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన నేరస్తులుగా గుర్తించి ఏ–1గా సంజీవ్ ఉమ్మాజి, ఏ–2గా నయీం సలీంషేక్‌గా చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచారు. నాటి నుంచి 8 మంది సాక్షులను అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత, కోర్టు కానిస్టేబుల్ ఖలీద్ న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. వారి వాదనలు విన్న న్యాయమూర్తి జానకి నిందితులను నేరస్తులుగా గుర్తిస్తూ.. 18 నెలల 6 రోజుల జైలు శిక్ష విధించారు. దీంతో కేసు విచారణ చేసిన పోలీసులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, కోర్టు కానిస్టేబుల్‌ను ఎస్పీ గిరిధర్‌రావు అభినందించారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఆదర్శప్రాయుడు

ఆత్మకూర్: ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్, అధ్యాపకులు షకీల్‌అహ్మద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

అమరచింత: ఆచార్య జయశంకర్‌ను యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా రాణించాలని డీపీఓ రమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నురుల్ నదీం, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎస్ఏ రాజు, రమేష్, నరసింహులుగౌడ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బస్టాండు వద్ద మంగళవారం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సామ్యనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, శ్రీలత, పెద్ద అంజనేయులుగౌడు, బాల్‌రెడ్డి, క్యామ వెంకటేష్, చిన్న అంజనేయులుగౌడు, దోరటి మల్లేష్, బుచ్చిబాబుగౌడు, శంకర్, మన్యం పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కమిషనర్ పూర్ణచందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమా మహేశ్వర్‌రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటేష్, చీర్ల సత్యం, నాయకులు గోపాల్, వినోద్‌గౌడ్ ఉన్నారు.



కొత్తకోటలో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాన్‌గల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ సుభాష్‌నాయుడు, డీటీ అశోక్‌నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు మహేష్, తిరుపతయ్య, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని ఎంపీడీఓ రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఎంపీడీఓ, అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొత్తకోట రూరల్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పి.కృష్ణారెడ్డి, బోయేజ్, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ పీజే బాబు, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, మిషేక్, శివరాములు, నవీన్‌రెడ్డి, సుభాష్, బాలరాజు, సాయిరెడ్డి, సాయిలుయాదవ్, నవీన్, గోకరయ్య తదితరులు ఉన్నారు.



అమరచింతలో..



వనపర్తి మున్సిపాలిటీలో..



ఖిల్లాఘనపురంలో..